భూ సేకరణ త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్ ప్రావీణ్య

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీఎస్‌జీఆర్‌ఈఏ నాయకులు

హనుమకొండ, జూలై 11 : పరకాల రెవెన్యూ డివిజన్ పరిధిలో ఎన్‌హెచ్– 163 గ్రీన్ కారిడార్ రహదారి నిర్మాణం కోసం గుర్తించిన భూ సేకరణను త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలని, రైతులకు వెంట నే పరిహారం అందించాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో రెవెన్యూ, సర్వే, ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. పరకాల పరిధిలోని గ్రామాల్లో మార్కెట్ వాల్యూ ఎంత ఉందనే వివరాలను ఆర్డీవో, తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేర్డ్డి, పరకాల ఆర్డీవో నారాయణ, ఎన్‌హెచ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాధవి, తహసీల్దార్లు భాస్కర్, జగన్ మోహన్‌రెడ్డి, జ్యోతి వరలక్ష్మీదేవి, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నేతలు డిమాండ్ చేశారు. గురువారం టీఎస్‌జీఆర్‌ఈఏ నాయకులు కలెక్టర్ ప్రావీణ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీఆర్ మోహన్, రాష్ట్ర కార్యదర్శి తిరువరంగం ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు నారాయణరావు, నరసింహారెడ్డి, సరళ, వెంకటరెడ్డి, జగదీశ్, చంద్రారెడ్డి, నాగేశ్వర్‌రావు, వీరభద్రారెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ తిరుమల్

దేశ భవిష్యత్‌కు డ్రగ్స్ అత్యంత ప్రమాదకరం

■ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి ■ ఏసీపీ తిరుమల్

భీమదేవరపల్లి, జూలై 11: దేశ భవిష్యత్‌కు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు అత్యంత ప్రమాదకరమని కాజీపేట ఏసీపీ తిరుమల్ అన్నారు. గురువారం మండలంలోని ముల్కనూరు రైతు వేదికలో మోడల్ స్కూల్ విద్యార్థులకు పోలీస్, వరంగల్ నార్కోటిక్ బ్యూరో సంయుక్తంగా గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. డ్రగ్స్, మత్తుపదార్థాల మాయలో పడి యువకులు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్‌ను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం డ్రగ్స్ నివారణపై ప్రతిజ్ఞ చేశారు. సైకాలజిస్టు ఆచార్య రవికుమార్, డాక్టర్ ప్రహసిత్ డ్రగ్స్‌తో కలిగే నష్టాలు తదితర వాటి గూర్చి వీడియోలను ప్రదర్శించారు. కార్యక్రమంలో డ్రగ్స్ నివారణ డీఎస్పీ సైదులు, రాఘవేంద్ర, ప్రిన్సిపాల్ బండి కుమార్, ఎస్సై నంద్రు సాయిబాబు పాల్గొన్నారు.

అర్చక, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

హనుమకొండ చౌరస్తా, జూలై 11: అర్చకులు, ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి కొండా సురేఖ, కొండా మురళిని రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్‌శర్మ కోరారు. గురువారం మంత్రిని కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో 20 మంది అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

ఆత్మకూరు,జూలై11: మండలంలోని అక్కంపేట ఎంపీపీఎస్ పాఠశాలలో గురువారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు. ఆగస్టులో టై, బెల్ట్, షూ కూడా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు తిరుపతిరావు, మల్లికార్జున్, ఎడ్ల ఉపేందర్‌రెడ్డి, మల్లాడి జనార్దన్‌రెడ్డి, ఏపీసీసీ అధ్యక్షుడు అరుణ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నజియా, అంగన్‌వాడీ టీచర్లు హైమావతి, కల్పన, తల్లిదండ్రులు సరళ, మౌనిక, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

నారుమడి ధ్వంసం

వేలేరు, జూలై 11 : భూ వివాదంతో నారు మడిని ధ్వంసం చేసిన ఘటన గుండ్లసాగర్ గ్రామంలో గురువారం జరిగింది. బాధితుడు వంగ ఐలయ్య కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన వంగ సురేశ్, వంగ ఐలయ్యకు మధ్య ఆరు నెలలుగా భూమి వివాదం నడుస్తున్నది. కాగా, ఐలయ్య తన భూమిలో వరి నారు పోసుకున్నాడు. గొడవల నేపథ్యంలో వంగ సురేశ్ బుధవారం రాత్రి ఐలయ్య నారు మడిని ధ్వంసం చేశాడు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని బాధితుడు చెప్పాడు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

న్యూశాయంపేట, జూలై 11 : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కాజీపేట ట్రాఫిక్ ఎస్సై రావెళ్ల రామారావు అన్నారు. గురువారం హౌసింగ్ బోర్డు కాలనీలోని ఆక్స్‌ఫర్డ్ హై స్కూల్‌లో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. స్కూల్ కరస్పాండెంట్ వెంకటరమణ, సంగీత తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME & ADDRESS
★I, MATTA SRUJANA REDDY, W/o. MATTA KARTHEEK REDDY, R/o. H.No. 5-10-31, Kishanpura, Hanumakonda Dist., T.S., Have Changed My Name & Address as MATTA SRUJANA, W/o. MATTA KARTHEEK REDDY, R/o. H.No. 6-2-41, Kakaji Colony, Hanumakonda Dist., T.S., NTW-7704

VEHICLES FOR SALE
★TS03UB-5476 Akunuri Ashok TATA BOLT-P 2016, Auction Date: 13-07-2024, Venue:-Shriram Automall India Ltd., Warangal. Cont : Shriram Transport Finance Co. Ltd., H.No :4-316,4-317, 4-318, Ground Floor, Parkal, Warangal. Cell : 9704123166, 9989766426. NTW-14482

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నాణ్యమైన విద్యుత్ సేవలు అందించాలి

■ సమస్యలు గుర్తించి త్వరగా పరిష్కరించాలి
■ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి

హనుమకొండ సబర్బన్, జూలై 11 : వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి అధికారులకు సూచించారు. ప్రతి విద్యుత్ పోల్‌కి నంబరింగ్ చేయాలని వాటి ద్వారా సులభంగా సమస్యలు గుర్తించి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. హనుమకొండలోని ఎన్పీడీసీఎల్ విద్యుత్ భవన్ కార్యాలయంలో సీఎండీ సర్కిల్ నోడల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓవర్‌లోడ్ ఫీడర్లపై భారం పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయిల్ లీకేజీ కాకుండా చూడాలని, పీక్ లోడ్ సమయంలో కూడా చెక్ చేయాలని సూచించారు. లోడ్ పడుతున్న ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి లోడ్ సామర్థ్యం పెంచాలన్నారు. పవర్ ఫ్యాక్టర్‌లో మెరుగుదల ఉండాలన్నారు. వ్యవసాయ సర్వీసుల మంజూరు వేగవంతం చేయాలని సూచించారు. అలాగే ఆలీ నవాజ్ జంగ్ బహదూర్ జయంతి (ఇంజినీర్స్ డే) సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డైరెక్టర్లు అశోక్‌కుమార్, సదర్‌లాల్, తిరుపతి రెడ్డి, మధుసూదన్, సీజీఎంలు తిరుమల్‌రావు, కిషన్, రవీంద్రనాథ్, రాజుచౌహాన్, కేఎన్ గుట్ట, జీఎంలు నాగప్రసాద్, మాధవరావు, శ్రీనివాస్, అంకూస్, వెంకటేశం, అనిల్‌కుమార్, శ్రీధరాచారి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి

పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించాలి

ఆత్మకూరు, జూలై 11 : రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు డిమాండ్ చేశారు. గురువారం ఆత్మకూరు మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు, సమస్యల సేకరణ జరిగింది. ఆత్మకూరు జడ్పీహెచ్ పాఠశాలలో జరిగిన సమావేశంలో రాజు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాలను ప్రకటించాలని, పీఆర్సీ కమిటీ నివేదిక తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పదివేల పీఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ కార్యదర్శులు సీఎస్ ఆర్ మల్లిక్, చంద్రయ్య, మండల బాధ్యులు సత్యనారాయణ, సుదర్శన్ పాల్గొన్నారు.

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

హనుమకొండ చౌరస్తా, జూలై 11 : కేయూ ఉద్యోగులు కచ్చితమైన పని వేళలు, సమయపాలన పాటించాలని రిజిస్ట్రార్ మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌లో అడ్మినిస్ట్రేటివ్ అధికారులు, సూపరింటెండెంట్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగుల హాజరు విషయంలో కఠినంగా ఉంటామని, క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగుల సంఖ్య తగ్గిందన్నారు. నూతనంగా కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు యూనివర్సిటీ నిర్వహణపై అవగాహన కల్పించాలని, రెగ్యులర్‌గా మీటింగ్‌లు నిర్వహిస్తామన్నారు. అనంతరం ఉద్యోగోన్నతి పొందిన సూపరింటెండెంట్లు కృష్ణమూర్తి, ప్రతాప్, సదాశివుడును అభినందించారు.

2020 ప్రకారం పీఆర్సీ చెల్లించాలి

హనుమకొండ చౌరస్తా, జూలై 11 : కాకతీయ విశ్వవిద్యాలయంలో 33 సంవత్సరాలుగా పనిచేస్తున్న 80 మంది ఉద్యోగులకు 2020 ప్రకారం పీఆర్సీ చెల్లించాలని కోరుతూ గురువారం కేయూ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్లానింగ్ కమిషన్ బోర్డు, త్రిసభ్య కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి, సభ్యుడు ప్రొఫెసర్ కోదండరామ్‌కు వినతిపత్రం అందజేశారు. బోధనేతర ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు లకావత్ యాదగిరి, అబ్దుల్ షుకూర్, వల్లాల తిరుపతి, కొర్నేల్, సతీశ్‌బాబు, ప్రభాకర్, అంకుష్ పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

వరంగల్ లీగల్, జూలై 11 : రాష్ట్రంలో రోజురోజుకూ న్యాయవాదులపై దౌర్జన్యానికి పాల్పడుతున్న పోలీసుల తీరుకు నిరసనగా వరంగల్, హనుమకొండ కోర్టులన్యాయవాదులు గురువారం తమ విధులను బహిష్కరించారు. కోర్టు గేటు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. భద్రాచలంలో న్యాయవాదికి బేడీలు వేసి అవమానపరిచిన పోలీసులు, వరంగల్‌కు చెందిన న్యాయవాది అకారణంగా రోడ్డుపై అనుచితంగా ప్రవర్తించారని, సిద్దిపేటలో హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్ ఆర్డర్‌తో పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన నిందితుడిని అదుపులోకి తీసుకొని హైకోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేసి న్యాయవాదితో దురుసుగా ప్రవర్తించి అతడి మొబైల్ ఫోను ధ్వంసం చేయడంపై న్యాయవాదులు నిరసన చేపట్టారు. ఇప్పటికైనా పోలీసులు తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు.

కేవీలో రీజినల్ లెవెల్ టేబుల్ టెన్నిస్ పోటీలు

మడికొండ, జూలై 11: పీఎంసీ కేంద్రీయ విద్యాలయంలో గురువారం రీజినల్ లెవెల్ (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) టేబుల్ టెన్నిస్ పోటీలు జరిగాయి. అండర్–14, అండర్–17, అండర్–19 విభాగంలో సుమారు 40 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కేవీ ఫిజికల్ టీచర్ శ్రీనివాస్, కిట్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి రెఫరీలుగా వ్యవహరించనున్నారు. ప్రిన్సిపాల్ సుభాషిణి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. రీజినల్ స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు జాతీయస్థాయిలో నిర్వహించే స్పోర్ట్ మీట్‌లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు.

చోరీలకు పాల్పడుతున్న యువకుడి అరెస్టు

మడికొండ, జూలై 11 : తాళం వేసి ఉన్న ఇళ్లల్లో చోరీ చేస్తున్న నిందితుడిని మడికొండ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. మడికొండ పోలీస్ స్టేషన్‌లో కాజీపేట ఏసీపీ తిరుమల్ వివరాలను వెల్లడించారు. కాజీపేట బాపూజీ నగర్‌కు చెందిన రెడ్ల రాకేశ్ స్కాంవెంజర్‌గా పని చేస్తుండేవాడని, జల్సాలకు అలవాటు పడడంతో జీతం సరిపోక రాత్రి వేళల్లో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. మడికొండ పరిధిలోని వెస్ట్‌సిటీలోని ఓ ఇంట్లో చొరబడి 6 తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లాడు. మరో రోజు అదే వెస్ట్‌సిటీలోని మరో ఇంట్లోకి చొరబడి దొంగతనం చేయడానికి ప్రయత్నించి వెళ్లిపోయాడు. క్లూస్ టీం సేకరించిన ఆధారాలతో నిందితుడిని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. అతని వద్ద 6 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. నిందితుడిని పట్టుకున్న ఇన్‌స్పెక్టర్ ప్రతాప్, ఎస్సై రాజబాబు, హెడ్ కానిస్టేబుళ్లు రాంచందర్, రామనాథం, కానిస్టేబుల్ నాగేశ్వర్‌ను అభినందించారు.

పున్నేల్ క్రాస్ వద్ద మట్టితో వేసిన బైపాస్ రోడ్లు

మొరంతో బైపాస్ రోడ్డు వేశారు..

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

ఐనవోలు, జూలై 11: మండలంలోని పున్నేల్ క్రాస్ వద్ద మొరంతో రెండు బైపాస్ రోడ్లను వేశారు. పున్నేల్ క్రాస్ వద్ద ఇటీవల ఆర్చి నిర్మాణం చేపట్టారు. ఆర్చి కింద నుంచి ఉన్న రోడ్డును అడ్డంగా తవ్వేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం ముందుగా బైపాస్ రోడ్డు వేయలేదు. దీంతో రోడ్డు పక్కన నుంచి వెళ్తుంటే రోజుకో వాహనం దిగపడేది. ప్రయాణికులు, ఉద్యోగులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చేది. ఈ సమస్యపై 'నమస్తే తెలంగాణ'లో బుధవారం 'బైపాస్ వేయక ముందే రోడ్డును తవ్వేశారు' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో వెంటనే స్పందించిన ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు ఆర్చి నిర్మాణం జరుగుతున్న పక్క ఖాలీ స్థలంలో మొరంతో రెండు బైపాస్ రోడ్లను వేయించారు. దీనిపై ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. అయితే మట్టి రోడ్డు పోయడం వల్ల భారీ వాహనాలు దిగపడే ప్రమాదం ఉందని, కంకర చిప్స్ పోసి ఉంటే బాగుండేదని ప్రయాణికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

కొడుకు ఇంటి నుంచి గెంటేశాడు..

న్యాయం కోసం పోలీసు స్టేషన్‌కు వెళ్తే పట్టించుకోని పోలీసులు

గోడు వెళ్లబోసుకుంటున్న తల్లిదండ్రులు

వేలేరు, జూలై 11 : కిడ్నీ సమస్యతో బాధపడుతున్న తన భార్యను, తనను ఇంటి నుంచి గెంటేసి తమ కొడుకు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితులు ఎలబాక వెంకటస్వామి, చంద్రకళ కన్నీటి పర్యంతమయ్యారు. పీచరకు చెందిన వెంకటస్వామి, చంద్రకళ దంపతులకు ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. అందరికి వివాహం అయ్యింది. వెంకటస్వామికి 6ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా, కొడుకులకు చెరో రెండున్నర ఎకరాల భూమి పంచాడు. తన పేరుపై 35గుంటల భూమి ఉంది. వెంకటస్వామి పీచరలోని తన స్వగృహంలో ఉంటున్నాడు. కొన్ని రోజుల నుంచి వెంకటస్వామి భార్య చంద్రకళ కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతూ డయాలసిస్ చేసుకుంటున్నది. కాగా, వీరి చిన్న కొడుకు నాగరాజు తల్లిదండ్రులను ఇంటి నుండి గెంటేయగా పెద్ద కొడుకు సంపత్ రాజు ఓ ఇంటిని కొనుగోలు చేసి తల్లిదండ్రులను అందులో ఉంచాడు. అయితే వారి నిత్య ఖర్చులు, భార్య దవాఖాన ఖర్చులకు తన పేరుపై ఉన్న భూమిని అమ్ముదామంటే చిన్న కొడుకు నాగరాజు అడ్డుపడుతూ, నానా భూతులు తిడుతున్నట్లు వెంకటస్వామి వాపోయాడు. న్యాయం కోసం వేలేరు పోలీసు స్టేషన్‌కు వెళ్తే అక్కడ ఎవరూ పట్టించుకోలేదన్నాడు. తనకు న్యాయం జరుగకపోతే మందు తాగి చస్తామని చెప్పగా, తన మీదనే కేసు నమోదు చేస్తామని పోలీసులు బెదిరించారని తెలిపాడు. తమకు న్యాయం చేయాలని, లేకపోతే చావే దిక్కని బాధితులు వెంకటస్వామి, చంద్రకళ కన్నీటి పర్యంతమయ్యారు.

జర్నలిస్టులపై దాడిని ఖండిస్తూ ప్రెస్‌క్లబ్‌లో నిరసన

హనుమకొండ చౌరస్తా, జూలై 11: ఓయూలో జర్నలిస్టులపై పోలీసులు చేసిన దాడిని ఖండిస్తూ టీయూడబ్ల్యూజే(హెచ్–143) హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఓయూలో డీఎస్సీ పరీక్ష వాయిదా వేయాలని నిరుద్యోగుల ఆందోళనను కవర్ చేయడానికి వెళ్లిన జీ న్యూస్ జర్నలిస్టు శ్రీచరణ్‌ను పోలీసులు అరెస్టు చేయడం హేయనీయమన్నారు. తాము జర్నలిస్టులమని చెబుతున్నా వినిపించుకోకుండా పోలీసుస్టేషన్‌లో నిర్బంధించడం మీడియా భావప్రకటన స్వేచ్ఛను హరించడమేనని అన్నారు. రాష్ట్రంలో పోలీస్ రాజ్యం వచ్చిందా అనే విధంగా పోలీసుల వ్యవహార శైలి ఉందని ఆరోపించారు. బాధ్యులైన పోలీసులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మస్కపురి సుధాకర్, ఎన్ సుభాష్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

'చెత్త' కుండీలు చెత్తపాలు

పిచ్చి చెట్లలో పడి ఉన్న చెత్త బుట్టలు

పరకాల, జూలై 11 : కాంగ్రెస్ పాలనలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తమైంది. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. లక్షలు వెచ్చించి తడి, పొడి చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన చెత్తకుండీలు చెత్తపాలవుతున్నాయి. 14వ ఫైనాన్స్ నిధులు రూ.5లక్షల వెచ్చించి మున్సిపల్ పాలకవర్గం పట్టణంలో 26చోట్ల తడి, పొడి చెత్త సేకరణకు ప్లాస్టిక్ కుండీలను ఏర్పాటు చేయగా, ప్రస్తుతం అధికారుల నిర్లక్ష్యంతో చాలా ప్రాంతాల్లో మాయమవుతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో పిచ్చి చెట్లలో దర్శనమిస్తున్నాయి. కాగా, చెత్తకుండీల ఏర్పాటుపై ఉన్న ఉత్సాహం, వాటి నిర్వహణ, వినియోగంలోనూ చూపాలని పలువురు పట్టణ వాసులు కోరుతున్నారు.

ఉన్మాది నాగరాజును ఉరితీయాలి

హనుమకొండ, జూలై 11 : ఇద్దరిని హత్య చేసిన ఉన్మాది మేకల నాగరాజును ఉరితీయాలని ఎల్‌హెచ్‌పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ అన్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట ఎల్లాయగూడెం 16 చింతల్ తండాలో ప్రేమోన్మాది మేకల నాగరాజు తన ప్రేమకు దీపిక తల్లిదండ్రులు అడ్డు వస్తున్నారని వారిని హత్య చేశాడని తెలిపారు. దీపిక, ఆమె సోదరుడు హనుమకొండలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా, గురువారం పరామర్శించారు. ప్రేమ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా బాలికలపై లైంగికదాడులు, హత్యలు జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్, మూడు రవి నాయక్, శ్రీనివాస్ నాయక్, భాస్కర్ నాయక్, మోహన్ నాయక్, వసంత నాయక్, అభివర్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

13,14వ తేదీల్లో సోషల్ ఆడిట్ గ్రామ సభలు

దామెర, జూలై 11: మండలంలో చేపట్టిన ఈజీఎస్ పనులపై సోషల్ ఆడిట్ బృందం చేపట్టిన తనిఖీలపై ఈనెల 13,14న గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఏపీవో శారద గురువారం తెలిపారు. గ్రామ సభల్లో పనులపై జరిగిన అవినీతి, అక్రమాలను సోషల్ ఆడిట్ బృందానికి చెందిన సభ్యులు ప్రజలకు తెలియజేస్తారన్నారు. 13న దమ్మన్నపేట, సింగరాజుపల్లి, సీతారాంపురం, దుర్గంపేట, వెంకటాపురం,14న ల్యాదెళ్ల, తక్కళ్లపహాడ్, దామెర, కోగిల్వాయి, ముస్త్యాలపల్లి, పులుకుర్తి, ఒగ్లాపురం, ఊరుగొండ, పసరగొండ గ్రామాల్లోని గ్రామ పంచాయతీల్లో జరుగుతాయన్నారు.

సమన్వయంతో గంజాయిని నియంత్రించాలి

సీపీ అంబర్ కిశోర్ ఝా

సుబేదారి, జూలై 11 : యువత గంజాయి బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండలోని పోలీసు కమిషనరేట్‌లో గంజాయి నియంత్రణపై సమావేశం నిర్వహించారు. వరంగల్‌లో గంజాయి రవాణా, అమ్మకాలు, వినియోగించే ప్రాంతాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గంజాయి స్మగ్లర్లపై నిఘా పెట్టాలన్నారు. గంజాయి నియంత్రణలో నార్కోటిక్ అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. అదనపు డీసీపీ రవి, ఏసీపీలు జితేందర్‌రెడ్డి, మధుసూదన్, సైదులు, దేవేందర్‌రెడ్డి, తిరుపతి, భీమ్‌శర్మ, డేవిడ్‌రాజ్ పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే పల్లా జన్మదిన వేడుకలు

ధర్మసాగర్/వేలేరు, జూలై 11 : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ధర్మసాగర్, వేలేరులో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. వేలేరు మాజీ జడ్పీటీసీ చాడ సరిత బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మరిజె నర్సింహరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పటాకులు కాల్చి పల్లాకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పల్లా స్వగ్రామం సోడాషపల్లిలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా సంఘాల సభ్యులకు ఒకే రకమైన చీరెలను పంపిణీ చేశారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సంపత్, మాజీ సర్పంచ్ మాధవ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు బత్తుల జ్యోతి, సంధ్య, యూత్ అధ్యక్షుడు గోవింద సురేశ్, నాయకులు విజేందర్‌రెడ్డి, భూపతిరాజ్, ఇట్టబోయిన సంపత్, కే మహేందర్, సూత్రపు సంపత్, ప్రభుదాస్, హరీశ్, రాజిరెడ్డి, ప్రభు, బాలరాజ్, శోభ, జుబేదా పాల్గొన్నారు.

మడికొండ : గ్రేటర్ 64వ డివిజన్ ఉనికిచర్ల గ్రామంలో కార్పొరేటర్ ఆవాల రాధికారెడ్డి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. గుర్రాల రంజిత్, పూల దేవేందర్, ఆకుల పృథ్వీరాజ్, నరేందర్‌రెడ్డి, సాంబరాజు, రవి, దేవేందర్, అజయ్ పాల్గొన్నారు.

సోడాషపల్లిలో మహిళలకు చీరెలు పంపిణీ చేస్తున్న మాజీ జడ్పీటీసీ సరితారెడ్డి

రేపటి నుంచి పీజీ కోర్సుల తరగతులు

హనుమకొండ చౌరస్తా, జూలై 11: కేయూ దూరవిద్య కేంద్రం అందిస్తున్న పీజీ ఎమ్మెస్సీ బాటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ కోర్సుల ప్రథమ సెమిస్టర్(ప్రథమ సంవత్సరం) 2023–24 విద్యార్థుల కాంట్రాక్టు తరగతులు జూలై 13 నుంచి ప్రారంభించనున్నట్లు దూరవిద్యా కేంద్రం సంచాలకుడు వల్లూరి రామచంద్రం, సహాయ సంచాలకుడు బట్టి వెంకట గోపినాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13న జంతుశాస్త్ర విభాగం సెమినార్ హాల్‌లో సమావేశం ఉంటుందని, అనంతరం విశ్వవిద్యాలయంలోని ఆయా విభాగాల్లో తరగతులు ఉంటాయని వివరించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.

విదేశీ విద్యకు దరఖాస్తు చేసుకోవాలి

హనుమకొండ చౌరస్తా, జూలై 11 : సీఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ద్వారా అమెరికా, ఆస్ట్రేలియా, యూకే, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజీలాండ్, సింగపూర్